



సోమవారం ప్రారంభమైన పదోతరగతి పరీక్షల సెంటర్ల వద్ద విద్యార్థులు

హైదరాబాద్ వార్త

# నకిలీ లైసెన్సులు

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ షాపులు**

**విచ్చలవిడిగా ప్రమాదకర మందుల విక్రయం**

**నకిలీ లైసెన్సలతో మెడికల్ షాపుల ఏర్పాటు**

**అద్దెకు ఫార్మసిస్ట్‌ల సర్టిఫికెట్స్**



హైదరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: నగరంలో మెడికల్ దుకాణాలు కిరాణా దుకాణాలుగా మారుతున్నాయి. మెడికల్ షాపులను తెరవాలంటే కొన్ని అర్హతలు ఉండాల్సిన అవసరం ఉంది. అయితే కొంతమంది అక్రమార్కుల వల్ల ఎక్కడపడితే అక్కడ మెడికల్ షాపులు వెలుస్తున్నాయి. అంతే కాకుండా కొన్ని ప్రత్యేక మందులను వైద్యులు పెషెంట్‌కు రాసినప్పుడు మాత్రమే విక్రయించాల్సి ఉండగా విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. దీంలో కొందరు ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. ఇటీవల నియంత్రణాధికారులు జరుపుతున్న దాడులలో విస్మయం కలిగించే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరైతే ఏకంగా తప్పుడు పత్రాలతో మెడికల్ షాపులు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి మెడికల్ షాపులు నగరంలోని అనేక ప్రాంతాల్లో వెలిసినా ముఖ్యంగా జనసమ్మర్థం ఉండే సికింద్రాబాద్, ఉప్పల్, బోడుప్పల్, అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, ఎల్‌బీనగర్, ఓల్డ్‌సిటీలో ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం.

**మెడికల్ షాపులో పనిచేసిన వారు**

ఎలాంటి అర్హతలు లేకుండానే మెడికల్ షాపులో పనిచేసిన వారే కొత్తగా మెడికల్ షాపులు తెరుస్తున్నారు. గతంలో మెడికల్ షాపులో పనిచేసిన అనుభవం ఉండడంతో కొత్తగా షాపులను తెరిచి అలవోకగా మందులను ఇస్తుండడంతో రోగులు,వారి బంధువులు మెడికల్ షాపులపై ఎలాంటి అనుమానం రావడం లేదని అధికారులు గుర్తించారు. మరికొందరేమో మెడికల్ షాపులకు అవసరమైన నకిలీ పత్రాలను సృష్టిస్తున్నారు. ఇలాంటి వారు హోల్‌సేల్ వ్యాపారులతో అవగాహన కల్పించుకొని, కొందరు వైద్యులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. చిన్నచిన్న క్లీనిక్‌లు, ఆస్పత్రులు, నర్సింగ్ హోంల వద్ద యజమాన్యాలతో కుమ్మక్కై వ్యాపారాలను జరుపుకుంటున్నారు. కుమ్మక్కైన వైద్యులు కూడా మెడికల్ షాపుల సూచనలమేరకు వారివద్ద ఉన్న మందులను రాస్తుండడంతో మెడికల్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.

**ప్రమాదకరమైన మందులను కూడా**

కేవలం కొందరు వైద్యులు మాత్రమే రోగులకు రాయాల్సిన మందులకు కూడా ఎలాంటి ప్రిస్కిప్షన్ లేకుండానే పల్లీలు అమ్మినట్లుగా విక్రయిస్తున్నారు. ఇలాంటి మందులను కొందరు రోగులకు మాత్రమే సీనియర్ వైద్యులు రాస్తుంటారు. అలాంటి మందులు వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వాడాల్సి ఉంటుంది. వాటిని కూడా విచ్చలవిడిగా విక్రయిస్తున్నట్లు సమాచారం. యాంటి బయోటిక్స్, పెయిన్ కిల్లర్ మందులు, కేన్సర్ మందుల, మంత్తు ఇంజక్షన్‌లు, నిద్రకు ఉపయోగించే మందులు జోరుగా అమ్ముతున్నారు. తెలిసి తెలియక వినియోగిస్తున్న మందుల వల్ల రోగులు దీర్ఘకాలికంగా రోగాలబారిన పడడం, కొన్నిసార్లు జీవితకాలం రోగాలకు గురికావడం, శరీరం చచ్చుపడిపోవడం లాంటి ప్రమాదాలు సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి మందులను సప్లై చేసే హోల్‌సేల్ వ్యాపారులు కూడా కక్కుర్తి పడడం వల్ల సంభవిస్తున్న దారుణాలను అరికట్టడంలో మరింత దూకుడుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. **సిటీ 3వ పేజీలో**

**జనరిక్ మందులు కూడా..**

బడా కంపెనీల మందుల రేట్లు ఎంతో అధికంగా ఉంటుండగా జనరిక్ మందులు మాత్రం కారు చౌకగా దొరుకుతున్నాయి. వీటిని ప్రత్యేకంగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. అయితే కొన్ని రోజులుగా జనరిక్ మెడికల్ షాపులో చౌకగా లభించే మందులు కూడా మాములు మెడికల్ షాపులలో విక్రయిస్తు దండుకుంటున్నారు. జనరిక్ మందులనే బడా కంపెనీల మందులని చెబుతూ వాటిని విక్ర హిస్తూ రోగులను దోచుకుంటు న్నారు. బడా కంపెనీల మందులు ఖరీదు ఎక్కువగా ఉండ డంతో పాటు జనరిక్ మందులపై కూడా రేట్లు ఎక్కువగా ఉండి వాటిని కేవలం పదిశాతం, ఇరవై శాతం ఖరీదుకే విక్రయిస్తుంటారు. దీన్ని ఆసరా చేసుకొని మెడికల్ షాపుల యజమానులు జనరిక్ మందులపై ఉన్న రేటుకే వాటిని విక్రయిస్తున్నారు. దీంతో రోగులు నష్టపోవాల్సివస్తోంది.

# మియాపూర్‌లో చెడ్డీగ్యాంగ్ కలకలం

**మరోమారు హాఫీజ్‌పేట్‌లోనే తెగబడ్డ దొంగలు ● సంచలనం రేపిన పాఠశాల లూటీ**

**అప్రమత్తమైన నగరం ● ముఠాను పట్టుకునేందుకు ముమ్మరంగా గాలింపు**

**ఏడు నెలల క్రితం మియాపూర్‌ను వాడలెత్తించిన చెడ్డీగ్యాంగ్ తాజాగా మరోమారు తెగబడడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇద్దరు వ్యక్తులుగల చెడ్డీగ్యాంగ్ ఓ పాఠశాలలో చొరబడి 7.85 లక్షల నగదు చోరీ చేయడం, మారణాయుధాలు ధరించి సదరు వ్యక్తులు చోరీకి పాల్పడిన దృశ్యాలు వెలుగులోకి రావడం పెను సంచలనంగా మారింది. ఆదివారం నుంచి మియాపూర్ పోలీసులు ఈ ముఠాకోసం గాలింపు చర్యలు చేపడుతుండగా వివిధ సామాజిక మాద్యమాల్లో సదరు దృశ్యాలు చెక్కర్లు కొడుతుండడంతో జంట కమిషనరేట్లతోపాటు నగర పోలీసులు సైతం అప్రమత్తమయ్యారు. పగలు పకడ్బందీగా రెక్కీచేసి రాత్రివేళల్లో రంగంలోకి దిగే చెడ్డీగ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.**



హాఫీజ్‌పేట్‌లోని వరల్డ్‌వన్ స్కూల్‌లో చెడ్డీ గ్యాంగ్ దోపిడీ చేస్తున్న దృశ్యం

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త: మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హాఫీజ్‌పేట్‌లోగల వరల్డ్ వన్ ప్రైవేటు పాఠశాలలో శనివారం అర్ధరాత్రి సమయంలో తాళాలు విరగ్గొట్టి మారణాయుధాలతో చొరబడ్డ ఇద్దరు వ్యక్తులుగల చెడ్డీగ్యాంగ్ కౌంటర్‌ను ధ్వంసంచేసి అందులోవున్న 7.85లక్షల నగదును దొంగలించుకుపోయారు. ఆదివారం ఉదయం పాఠశాల యాజమాన్యం ఈవిషయం గుర్తించి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు సిసి టీవీని పరిశీలించగా కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని చెడ్డీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం సిసిటీవి దృశ్యాలు వెలుగులోకి రావడంతో విషయం బయటకు పొక్కింది. దీంతో శివారు ప్రాంతాలతోపాటు నగర పోలీస్ కమిషనరేట్ సైతం అప్రమత్తమైంది. గతంలో ఏడు నెలల క్రితం మియాపూర్ హాఫీజ్‌పేట్ పక్కనేవున్న వసంత వ్యాలీలోని ఓ విల్లాలో చొరబడ్డ ఐదుగురు సభ్యులుగల చెడ్డీగ్యాంగ్ ముఠా 30తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఆసమయంలో ఇంట్లో ఎవరూ లేకపోగా దొంగతనం జరిగిన విధానమంతా ఇంట్లోని సిసి కెమెరాలలో రికార్డయింది. దీంతో పాలీసులు దొంగలకోసం ఎనిమిది బృందాలను ఏర్పాటుచేసుకొని గాలించినా ఫలితం లేకుండా పోయింది. అంతకు ముందు ఆరేళ్ల క్రితం కూడా మియాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో చెడ్డీగ్యాంగ్ రాత్రి వేళల్లో వీధుల్లో సంచరించిన దృశ్యాలు అప్పట్లో తీవ్ర కలకలం రేపాయి.

**ఒంటికి నూనె రాసుకొని ఒడుపుగా చోరీలు...**

మొలకు చెడ్డీ తలకు మాస్కు తప్ప ఒంటిమీద ఏ ఆచ్ఛాదన లేకుండా ఎవరైనా పట్టుకు నేందుకు ప్రయత్నించినా జారిపోయేలా ఒళ్లంతా నూనెరాసుకొని రంగంలోకి దిగే చెడ్డీ గ్యాంగ్ ఆరేడేళ్లుగా నగరంలో ఉనికిలోకి వచ్చింది. మహారాష్ట్రకు చెందిన ఈ ముఠా సభ్యులు పగటిపూట రెక్కీ నిర్వ హించి పకడ్బందీగా రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడున్న ఉదంతాలు అడపాదడపా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా తాళాలు వేసివున్న ఇండ్లను టార్గెట్ చేసే ఈ ముఠాసభ్యులు వీధుల్లో సంచరించేటప్పుడు తమను ఎవరూ పట్టుకోకుండా వారు ఒంటికి రాసుకునే నూనె సహాయపడుతుందన్న నమ్మకంగా దొంగతనాలు చేస్తుంటారు. కాగా గత కొన్ని రోజుల నుంచి శివారులోని అమీన్‌పూర్ పటాన్‌చెరు ప్రాంతాల్లో సంచరిస్తున్న చెడ్డీ గ్యాంగ్ తాజాగా హైటెక్‌సిటీ పక్కనేవున్న మియాపూర్‌లో మరోమారు దోపిడీకి పాల్పడడం కలకలం రేపుతోంది. దంతో అప్రమత్తమైన సైబరాబాద్ పోలీసులు ఈముఠా కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## ఆధారాలు లేని నగదు పట్టివేత



దోమలగూడ సీఐకు నగదు అప్పగిస్తున్న సిబ్బంది

ముషీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త: ఎలాంటి ఆధారాలు లేకుండా ద్విచక్రవాహనంపై తరలిస్తున్న నగదును దోమలగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల తనిఖీలలో భాగంగా సోమవారం ఉదయం దోమలగూడ పోలీసులు ఇందిరాపార్కు వద్ద వాహన తనిఖీలు చేస్తూ ఉండగా ఒక జూపిటర్ వాహనంపై అస్లాముద్దీన్ (30) అనే వ్యక్తి 9,30,000 రూపాయలను ఒక బ్యాగ్‌లో పెట్టుకుని తీసుకువెళ్తూ ఉండటం గుర్తించారు. రాజేంద్రనగర్‌కు చెందిన అస్లాముద్దీన్ ప్లాస్టిక్ స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడని, అతని వద్ద దొరికిన డబ్బుకు సంబంధించి ఎలాంటి వివరాలు తెలపకపోవటంతో ఆనగదును సీజ్ చేసి, పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

## ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త: దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గమని, ఈ ఎంపి పరిధిలో 37లక్షల28వేల417మంది ఓటర్లు ఉన్నట్లు, ఎన్నికలు పకడ్బంధీగ నిర్వ హించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, మల్కాజ్‌గిరి (ఎంపి) ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. సోమ వారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా విలేకరుల సమావేశంను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7అసెంబ్లీ నియోజకవర్గాలు మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్, ఎల్‌బినగర్ ఉన్నట్లు తెలిపారు.

# అవినీతి తిమింగలాలు

**అధికారులకు నోట్లు.. జిహెచ్‌ఎంసికి తూట్లు**

**అక్రమార్కుల జేబులు నింపుతోన్న స్వీయ మదింపు**

# ఏఎంసీలు, టిఐలు

**వాస్తవానికి ఆస్తిపన్ను చెల్లించని భవనాలను గుర్తించి పన్ను విధించినట్లైతే గ్రేటర్‌కి కోట్లాది రూపాయల ఆదాయం అదనంగా సమకూరుతుంది. అయితే ఓ వైపు ఇళ్ళ యజమానులు మరో వైపు అధికారులు ఎవరి స్వార్థ ప్రయోజనాలకు పరిమితం కావడంతో గ్రేటర్ ఆర్థికంగా ఎంతో నష్టపోతుంది. గ్రేటర్ ఆదాయాన్ని కొల్లకొడుతూ స్వీయ మదింపులో అక్రమాలకు కారణమవుతున్న సర్కిల్ 23 రెవెన్యూ విభాగం అధికారులపై చర్యలు తీసుకోవాల ని పలువురు కోరుతున్నారు.**



సర్కిల్ కార్యాలయం

కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త: మూసాపేట సర్కిల్ 23 రెవెన్యూ విభాగం అవినీతి, అక్రమార్జనకు నిలయంగా మారింది. అక్రమార్జనతోపాటు అక్రమ వసూళ్ళకు సూత్రదారులు కొందరు సహాయ మున్సిపల్(ఏఎంసీ) కమిషనర్లు కాగా ఇక్కడ పాతుకుపోయిన ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు పాత్రదారుయ్యారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్వీయ మదింపును కొందరు తమ జేబులు నింపేందుకు ఉపయోగించుకుంటున్నారు. కొందరు అవినీతి అధికారులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారంటే గ్రేటర్ ఆదాయానికి గండికొట్టే కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ఆస్తిపన్ను మదింపుతోపాటు ఆస్తిపన్నును వసూళ్ళను సక్రమంగా వసూలు చేయాలని గ్రేటర్ కమిషనర్‌తోపాటు జోనల్ కమిషనర్‌లు చెబుతుండగా కొందరు ఎంఎసీలు, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుండడంతో రూ.కోట్లాది రూపాయల గ్రేటర్ ఆదాయానికి గండిపడుతోంది. పన్ను మదింపులో అవినీతి, అక్రమాలకు పుల్‌స్టాప్ పెట్టేందుకు జీహెచ్‌ఎంసి ఆస్తిపన్ను స్వీయ మదింపు (సెల్ఫ్ అసెస్‌మెంట్)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మ్యాన్‌వల్ దరఖాస్తుల స్వీకరణ, బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు భవనాల వద్దకు వెళ్లకూడదని ఆదేశాలు జారీచేశారు. ఇవన్నీ బాగానే ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జిహెచ్‌ఎంసికి ఆదాయాన్ని కొల్లకొట్టే విధానాలను అవలంబిస్తుండడంతో గ్రేటర్ ఖజానాకు రూ.కోట్లలో గండిపడు తోంది. ఈ విధానంలో ఉన్నతాధికారులు ఇస్తున్న ఆదేశాల్ని బూచిగా చూపిస్తూ నోట్లుగా మార్చుకుంటున్నారు. ఆస్తి పన్ను స్వీయ మదింపు కొందరు అధికారులు అన్నీ తామై తమ మనుషుల ద్వారా చేయిస్తూ అందినంద దండుకుంటున్నారు. సాంకేతిక లొసుగులను వసూళ్ళకు అవకాశంగా మార్చుకుని నిబంధనలకు విరుద్ధంగా మదింపు చేయిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్వీయ మదింపు విధానాన్ని కొందరు అవినీతి అధికారులు తమ జేబులు నింపుకునే వనరుగా మార్చుకున్నారు. ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు తాము నియమించుకున్న ప్రైవేట్‌వ్యక్తులు ఇళ్ళ యజమానులతో స్వీయ మదింపు వల్ల ఎక్కువ పన్ను పడకుండా ఉండాలంటే, తమకు ముడుపులు ఇస్తే తక్కువ పన్నుతో పాటు పీటీఐఎన్‌లు ఇస్తామని చెబుతుండడంతో ఇళ్ళ యజమానులు అటు వైపే మొగ్గు చూపుతున్నారు. పెద్దమొత్తంలో ముడుపులు తీసుకుని తక్కువ పన్ను పడేలా తమ వంతు సహకారం అందిస్తున్నారు. నూతనంగా నిర్మా ణాలు పూర్తయ్యాయంటే కొందరు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు, అధికారుల సహాయకులు గద్దల్లా అక్కడ వాలి స్వలాభం కోసం నిర్మాణదారులకు తప్పుడు సలహాలు, సూచ నలు ఇస్తూ గ్రేటర్ ఖజానాకు ఎసరు పెడుతున్న వైనం యధేచ్ఛగా కొనసాగుతుంది. సర్కిల్ 23 పరిధిలోని కెపిహెచ్‌బికాలనీ, బాలాజీ నగర్, అల్లాపూర్, మూసాపేట తదితర ప్రాం తాల్లో వెలుస్తున్న బహుళంతస్తులతోపాటు కమర్షియల్ నిర్మాణాలు, వ్యక్తిగత నిర్మాణాలు రెవిన్యూ అధికారులను కుబేరుల్ని చేస్తోంది. ఓ విధంగా చెప్పాలంటే అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ భవనాలు అధికారులకు బంగారు బాతులుగా మారాయని చెప్పవచ్చు. సదరు నిర్మాణదారులు ఈ అధికారును సంప్రదిస్తే వారు నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన నిర్మాణం చేపట్టినా స్వీయమదింపులో తక్కువ పన్ను పడాలంటే తాము సహకరిస్తామని చెప్పి అందినంత దండుకుంటూ వారికి వత్తాసు పలుకుతూ తమ కార్యం సాఫీగా కానిస్తూ ప్రభుత్వానికి వచ్చే రూ.కోట్ల ఆదాయానికి గండికొడుతున్నారు. భారీ భవనాలు నిర్మించినా వారికి నామమాత్రపు ట్యాక్సులు పడేలా సహకరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ తమ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసెస్‌మెంట్లు జరుపాల్సి ఉండగా వాటిని తుంగలో తొక్కి రెవిన్యూ అధికారులు, సిబ్బంది బిల్ కలెక్టర్లు తక్కువ పన్ను వచ్చేలా బహుళంతస్తుల భవనాలతోపాటు, కమర్షియల్ భవనాలకు తక్కువ పన్ను పడేలా తమ పూర్తి సహాయ, సహకారాలు అందిస్తూ గ్రేటర్ ఆదాయానికి భారీగా గండికొట్టడంలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఆస్తిపన్ను మదింపులో భారీ లోపాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. తమ ఆస్తులకు తగ్గస్థాయిలో కాకుండా అధిక పన్నులతో బాదేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్తిపన్నులో నెలకొన్న లోపాలను సకాలంలో సరిచేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బడా బాబులకు తక్కువ పన్ను విధిస్తూ సామాన్య, మధ్య తరగతి వర్గాలపై అధిక పన్నుల భారం విధించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అనేక ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తోన్న **మిగతా సిటీ 3వ పేజీలో**

# 5 నిమిషాలు ఆలస్యమైనా.. అనుమతించారు

**ప్రశాంతంగా పది పరీక్షలు ●తొలిరోజు 327మంది గైర్హాజరు**

**జిల్లావ్యాప్తంగా పరీక్ష రాసిన 72877 మంది విద్యార్థులు ● ఖైరతాబాద్‌లోని ఎగ్జామ్స్ సెంటర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: సోమవారం ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతగా జరిగాయి. ఉన్నతాధికారులు పలు సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. జిల్లావిద్యాధికారి రోహిణి పలుసెంటర్లను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 73204 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 72877మంది విద్యార్థులు హాజరై ఎగ్జామ్ రాశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సెంటర్లలో కలిసి మొత్తం 327మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్షకు గైర్హాజరయ్యారు. కాగా అధికారులు ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సిసికెమరాల నిఘా మధ్య అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. ఒక్కో పరీక్షా కేంద్రంలో 200నుంచి 240మంది పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశారు. తొలిరోజు ఉదయం 8.30కే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 9.30గంటలకు ప్రారంభమైన ఎగ్జామ్ 12.30కి ముగిసింది. పరీక్షా హాల్‌లోకి ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించలేదు. అలాగే ఎగ్జామ్ సెంటర్ల వద్ద 144సెక్షన్ అమలు చేశారు. పరిసర ప్రాంతాల్లోని జీరాక్స్ సెంటర్లను మూసివేయించారు.

**లోటుపాట్లకు తావివ్వొద్దు: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

పదోతరగతి వార్షిక పరీక్షలు ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈమేరకు పదోపరీక్షల తొలిరోజైన సోమవారం ఖైరతాబాద్‌లోని నిర్మల ఉన్నత పాఠశా పరీక్షా కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేముందు కలెక్టర్ తన సెల్‌ఫోన్‌ను సెక్యూరిటీ పోలీసులకు అందజేశారు. పోలీసులు తనిఖీ చేసిన అనంతరం పరీక్షాకేంద్రంలోకి వెళ్లి పరీక్షల నిర్వాహణను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా త్రాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు ప్రశాతంగా, సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అలాగే అడిషనల్ కలెక్టర్ జిల్లాలోని 2సెంటర్లలో తనిఖీ నిర్వహించగా, డిఈవో 5ప్రాంతల్లో ఆస్మిక తనిఖీలు నిర్వహించారు. అలాగే ఫ్లయింగ్‌స్వాడ్స్ 95ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు అన్ని పార్టీలు కృషి చేయాలి

**ప్రచార సభలు, సమావేశాలలకు అనుమతి తప్పనిసరి**

**48గంటల ముందే సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి**

**ఆలయాలు, ప్రార్థనామందిరాల్లో ప్రచారం చేయొద్దు**

**కమిషనర్ రోనాల్డ్‌రోస్, సిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి**



పార్టీలతో సమావేశమైన కమిషనర్ రోనాల్డ్‌రోస్, సిపి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకని అనుమతి పొందాల్సి ఉటుందని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిహెఎంసి ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలన్నారు. పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించేందుకు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు ఇస్తామని , అయితే కనీసం 48గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారిని ఉంటుందని, మ్యాన్‌వల్‌గా అనుమతుల ఇవ్వమన్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదన్నారు. మతం,కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేదమని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడపంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.

**ఆలయాలు, ప్రార్థనామందిరాల్లో ప్రచారం నిర్వహించరాదు**

ఆలయాలు, మసీదులు, చర్చీలు, ప్రార్థనా స్థలాలోన్ల ప్రచారం నిర్వహించరాదని కమిషనర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసిసి సర్వేలైన్స్, **మిగతా సిటీ 3వ పేజీలో**

## కలియుగ ప్రత్యక్ష దైవం కరుణాకటాక్షలు అందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే కెపి వివేకానంద**



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్ బషీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్ష దైవం కరుణాకటాక్షలు ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రయోదశ వార్షిక బ్రహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంతప్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్‌గౌడ్, గుమ్మడి మధుసూదన్‌రాజు, నరేందర్‌రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లాగౌడ్, విజయ హరీష్, కాలే గణేష్, మహిళా నాయకురాలు శ్రీదేవిరెడ్డి, సత్యనారాయణ, మాధవరెడ్డి, సిద్దిక్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్.తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి ఎస్.మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశం, కోశాధికారి కె.రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## సగర మహిళా సంక్షేమ భవనానికి సహాయం అందిస్తా

**శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న సగర మహిళలు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 18, ప్రభాతవార్త: సగర మహిళా సంక్షేమ భవనానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, సగర మహిళల ఆర్థిక స్వాలంబన కోసం 50 కుట్టు మిషన్లు ఇప్పించి వారి జీవితాలలో వెలుగులు నింపుతానని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట షిరిడి హిల్స్ లో జరిగిన సరగ ఉప్పర మహిళా సంఘం సగర ఉప్పర యువజన సంఘం జగద్గిరిగుట్ట వారి ఆధ్వర్యంలో జరిగిన 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలలో కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, తెలంగాణ సగర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మారుతి సాగర్, తెలంగాణ సగర ఉప్పర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, స్థానిక సగర సంఘం అధ్యక్షులు ఏ.కొండయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాస్ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు కుసుమ సాగర్, ప్రధాన కార్యదర్శి ఆర్‌డి శాంత సాగర్, కోశాధికారి సిహెచ్‌జ్యోతి సాగర్, చిలకా శేఖర్ సాగర్, సంపత్ సాగర్, రాములు సాగర్, ముత్యాల హరికృష్ణ సాగర్, మందడి ఉదయ సాగర్, మరక సురేష్ సాగర్, మహేందర్ సాగర్ పాల్గొన్నారు.

# అవినీతి తిమింగలాలు

**మొదటి పేజీ తరువాయి..**

ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు అక్రమ వసూళ్ళ కోసం ఇద్దరు ముగ్గురు సహాయకులను నియమించుకున్నారు. వీరు నియమించుకున్న వ్యక్తులు ఎలా జేబులు నింపుకోవాలో వచ్చి తమ బాస్‌లకు చెబుతారు. తమ ప్రైవేట్ సిబ్బందికి ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు నెల నెల జీతాలు ఇస్తారు. తాము నియమించుకున్న ప్రైవేట్ సిబ్బందికి అంత పెద్ద మొత్తాన్ని వెచ్చిస్తున్నారంటే అక్రమ ఆదాయం ఏ స్థాయిలో వస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇంత పెద్దమొత్తంలో అక్రమాలు జరుగుతున్నా ఆ విషయం ఉన్నతాధికారులకు తెలియడం లేదంటే వారు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారో అర్థమవుతుంది. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పెద్దఎత్తున నిర్మాణాలు జరుగుతున్నా, అదే రీతిలో ఆస్తిపన్ను రావడంలేదు. ఆస్తిపన్ను విధింపులో అనేక అక్రమాలు జరుగుతుండడంతో గ్రేటర్ ఆదాయానికి కోట్లలో గండిపడుతుంది. ఇందుకు అటు భవన యజమానులతోపాటు ఇటు రెవిన్యూ విభాగంలోని అధికారులు కుమ్మక్కై జిహెచ్‌ఎంసి ఆదాయానికి గండికొడుతున్నారు. కొత్త నిర్మాణాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. అయినప్పటికీ ఆస్తిపన్ను ఆ మేరకు రావడంలేదు. అందుకు కారణం అనేక మంది భవనాల యజమానులు ఆస్తిపన్ను పరిధిలోకి రాకపోవడమే. అసెస్‌మెంట్లలోనూ అక్రమాలతో వాస్తవంగా చెల్లించాల్సిన ఆస్తిపన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నారు. అసెస్డ్ వల్ల ఎన్ని నిర్మాణాలు వస్తున్నా జిహెచ్‌ఎంసి ఆదాయం పెద్దఎత్తున పెరిగిన నిర్మాణాలకు అనుగుణంగా రావడంలేదు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి



భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మెహిదీపట్నం, మార్చి 18, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోతం కోట్లాది నిధులను ఖర్చు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తుందని భారత వెనకబడిన తరగతుల పరిశ్రమల చాంబర్స్ అధ్యక్షులు నారాయణ తెలిపారు. కార్వాన్ శిశుమందిర్ పాఠశాలలో నగరంలోని వేలాది మంది యువతీ, యువకుల కోసం కేంద్రం రూ.10 వేల నుంచి రూ.2 కోట్ల రుణాలు పొందే విధంగా ప్రోత్సహిస్తుండడంతో సోమవారం కార్వాన్ హిందూ జన జాగరణ వేదిక మరియు బిఐసిసిఐల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణతో పాటు భారత వెనకబడిన తరగతుల పరిశ్రమల చాంబర్స్ ఆపూరి క్రిష్ణ మూర్తిలు హాజరై యువతకు కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పిఎంఈజిపి, ముద్రలోన్, విశ్వకర్మయోజన, స్టాండ్ అప్ యోజన, ఎడ్యుకేషన్ లోన్‌లపై అవగాహణ కల్పించారు.

## ఓటింగ్ శాతం పెంచేందుకు అన్ని పార్టీలు కృషి చేయాలి

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వే లైన్స్ బృందాలను ,ఎంసిఎంసి కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నిమయావళికి 1950 టోల్‌ఫ్రీనెంబర్ ద్వారా, సి,విజిల్, యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు సంబందించిన వాల్‌రైటింగ్,ఫెక్సీలు, హోర్డింగ్‌లు, తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**నిబంధలను ఉల్లంఘిస్తే చర్యలు : సిపి శ్రీనివాస్‌రెడ్డి**

కుల,మత, ప్రాతిపదికన ఓట్లు అడగరాదని, రెచ్చగొట్టే విధంగా మాట్లాడకూడని సిపి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వ్యక్తిగత దూషనలు ,అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఓటర్లను తప్పుదోవ పట్టించే విధంగా సమాచారం ఇవ్వడం, మహిళల గౌరవానికి భంగం కలిగించే విధంగా మాట్లాడటం ,గురుద్వార్, మసీదులు, చర్చీలు,దేవాలయాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించుకోవడం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం తదితరాలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనగా పరిగణనించబడతుందని స్పష్టం చేశారు. ఈసమావేశంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి , సికింద్రాబాద్ రిటర్నింగ్ అదికారి హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ సిపి విక్రంసింగ్ మాన్, ఈవిడిఎం ప్రకాశ్‌రెడ్డి, ఎన్నికల విభాగం అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కోఠి ఇఎన్‌టి ఆసుపత్రిలో పూజలు

అఫ్జల్‌గంజ్,మార్చి 18ప్రభాతవార్త: ప్రతి యేడాది మహా శివరాత్రి అనంతరం వచ్చే సోమవారం కోఠి ఇఎన్‌టి ఆసుపత్రిలోని చారిత్రాత్మకమైన శివాలయంలో తెరాస నాయకులు గడ్డంశ్రీనివాస్‌యాదవ్,కాంగ్రెస్‌నాయకులు వెంకటేష్‌లు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులతోపాటు వైద్యం కోసం వచ్చే రోగి సహాయకులకు కూడా అన్నదానం చేశారు.నిర్వాహకులు బొట్టెఇసాక్, శ్రీరంగం,హరిబాబు,నిఖిలేశ్వర్,ప్రతాప్,శరత్,రమేష్ పాల్గొన్నారు.

## భజరంగ్‌సేనా బలోపేతానికి కృషి



బేగంబజార్,మార్చి 18ప్రభాతవార్త:తెలంగాణ భజరంగ్ సేనా హైదరాబాద్ జిల్లా యువజన అధ్యక్షులుగా రాజశేఖర్ నియమితులయ్యారు.ఈమేరకు తెలంగాణ భజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త రాజశేఖర్‌తోపాటు మరో10మంది కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు.అమిత్‌జైస్వాల్, వి.చైతన్యకుమార్,సోమేష్,ఎం.శ్రీధర్,అజయ్,వివేక్‌లను కార్యవర్గసభ్యులుగా నియమించి నియామకపత్రాలను అందచేశారు.ఈకార్యక్రమంలో సేనాప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,సలహాదారులు వినయ్‌తివారి,ఉపాధ్యక్షులు నందకిషోర్‌అగర్వాల్, ఏ.శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్త, మనోజ్,రాజారాం, నరేష్,సంజయ్‌కుమార్, తరణ్ జిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు చెర నుండి జగద్గిరిగుట్ట శ్రీనివాస నగర్ కమ్యూనిటీహాలు కాపాడాలి

**సిపిఐ నాయకులు**



గాజులరామారం సర్కిల్ కార్యాలయంముందు ఆందోళన చేస్తున్న సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్, స్థానిక ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, మార్చి 18 ప్రభాతవార్త : జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాసనగర్ లో ప్రభుత్వ కమ్యూనిటీహాలును ప్రైవేటు వ్యక్తులకు ప్రైవేటు వ్యక్తులు అద్దెకిచ్చినా అధికారుల్లో చలనంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఎదుట సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్, బస్తీ సంక్షమ సంఘ నాయకులు మురళి, ఖయూమ్, ప్రభాకర్, రాజేందర్, ప్రకాశ్, నరేశ్, కిరణ్, జానీ, సంతోష్‌లు మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వ కమ్యూనిటీ హాలును అధికారులు ప్రైవేటు వ్యక్తుల నుండి రక్షించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు సహకరించండి

సికింద్రాబాద్, మార్చి 18 ప్రభాతవార్తః సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరిం చాలని కోరుతూ దానం నాగేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు కావడం వల్ల జరిగే అభివృద్దిని నాగేందర్‌కు వివరించారు. ఈ కార్యాక్రమంలో సాదం బాల్‌రాజ్ యాదవ్, అశోక్ ఇతర నేతలు పాల్గొన్నారు.

**బిజెపిరాష్ట్ర మహిళామోర్చ రాష్ట్ర అధికారప్రతినిధిగా లక్ష్మీపద్మజ**

చిక్కడపల్లి, మార్చి 18 ప్రభాతవార్త: బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికారప్రతినిధిగా లక్ష్మీపద్మజ నియమితులయ్యారు. గాంధీనగర్ డివిజన్‌కు చెందిన లక్ష్మీ పద్మజ ఈ నియామకాన్ని బిజెపి రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.

## తెలంగాణ తమిళులకు ప్రత్యేక భవనాన్ని నిర్మించి ఇస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**తెలంగాణ తమిళ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్**



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ తమిళ సంఘం రాష్ట్ర ప్రతినిధులు

చిక్కడపల్లి, మార్చి 18 ప్రభాతవార్త: తెలంగాణ తమిళులకు ప్రత్యేక భవనాన్ని నిర్మించి ఇస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలంగాణ తమిళ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన సభకు ఎంకె.బోస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు పి.ధర్మశీల, మహిళా కమిటీ సభ్యులు డి.కాణిశీలం, అరుణకుమారరాజన్, వసుధామోహన్, ప్రేమశర్వన్, పావనీ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు. ప్రాంతాలు వేరైనా, భాషలు వేరైనా భారతీయులంతా ఒక్కటేననే సిద్దాంతంతో తామంతా ముందుకు సాగుతున్నామన్నారు. గత కొన్ని దశాబ్దాల నుంచి హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాలలో తమిళులు ఉంటున్నారని, వారందరు కూడా తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములేనని అన్నారు. తమిళుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని విద్యాసంస్థల్లో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారి మాతృభాష తమిళంను బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తమిళులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్నారన్నారు.

# పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారు



వివేకానందనగర్ చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గం సీనియర్ నాయకులు బండి రమేష్, వేముల సత్యం

యూసుఫ్‌గూడ, మార్చి 18, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ చౌరస్తాలలో వేముల సత్యం, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.డివిజన్‌కు చెందిన వివిధ బస్తీల కాలనీలలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా ఇతర పార్టీలకు చెందిన యువత వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎప్పటికపుడు నెరవేరుస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా పూర్తి చేసేందుకు తగిన విధంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ సయ్యద్ బాబు, సతీష్, లడ్డు, రేష్మ, బర్కత్ ఆలీఖాన్, విఠల్‌రెడ్డి, నాగిరెడ్డి, కనకయ్య ముదిరాజ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

**ప్రముఖ నాట్యకళాకారిణి డాక్టర్ సురభి శారదలక్ష్మి**



పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 18ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ కీర్తిప్రతిష్టలను తెస్తున్నారని ప్రముఖ నాట్యకళాకారిణి డాక్టర్ సురభి శారదలక్ష్మి అన్నారు. సోమవారం వైఎస్ఆర్.మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలకు మహిళలకు పురస్కారాలు, బిరుదులు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత వైఎస్ఆర్.మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. నాట్యరంగంలో ఝాన్సీ రామ్‌కు 'నాట్యవిశిష్ట', సాహితీరంగంలో నామని సుజనదేవికి 'సాహిత్య సౌగంధి', యాంకరింగ్ రంగంలో మీనా కుమారికి 'మెలోడి క్వీన్' బిరుదులు అందుకోగా బాల నాట్యకళాకారిణులు బాలికల శ్రేణిలో నందిత, సమ్మోహన కృష్ణకు 'నాట్య చతుర' బిరుదులను అందించారు.. నాట్యకళాకారిణి రాజనాల శ్రీదేవి, స్త్రీ ప్రాథమిక విజయాలపై ఇంకా ఎంతో పోరాటంచేయవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రమణి, నిధి, వై.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ లైసెన్సులు

**మొదటి పేజీ తరువాయి..**

చాలా వరకు ఫార్మసిస్టు లైసెన్సులు లేని మెడికల్ షాపుల యజమానులే ఇలాంటివాటికి పాల్పడుతున్నా రని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని రోజుల కిందట నగరంలోని ఓ మెడికల్ షాపుపై జరిపిన దాడిలో స్టిరాయిడ్స్, యాంటీ అల్సర్, సెక్స్ హార్మోన్‌ల మందులను పట్టుకున్నారు. వీటిని స్వాధీనం చేసుకున్న అధికారులు వాటిని చూసి విస్తుపోయారంటే అవి ఎంత ప్రమాదకరమైనవో అర్థం చేసుకోవచ్చు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గజ్జెల నాగేశ్‌కు టికెట్ కేటాయించాలి



కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ టికెట్ గజ్జెల నాగేశ్‌కు ఇవ్వాలని పూజలు చేస్తున్న తెలంగాణ ఉద్యమ నేతలు రంగ రవిందర్ గుప్త, రావుల సతీష్ మురళీ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ నేత గజ్జెల నాగేశ్‌కు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని కోరుతూ సోమవారం బొల్లారం తొట ముత్యాలమ్మ దేవాలయంలో తెలంగాణ ఉద్యమ కారులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగ రవిందర్ గుప్త, ప్రభుగుప్త, అరుణ్ యాదవ్‌లు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేస్తూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను బలోపేతం చేసిన గజ్జెల నాగేశ్‌కు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. ఆయన సేవలను గుర్తించి అధిష్టానం టికెట్ ఇస్తే గడపగడపకు వెళ్లి ఓటర్లకు విజ్ఞప్తి చేసి గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల వెంకటేశ్వర్లు, మురళీ యాదవ్, జంగిలి రాజు సింగ్, సత్య నారాయణ గౌడ్, రావుల సతీష్, శ్యామ్, మీనా భాస్కర్, గంధం దయామని, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాస్టర్ గోనె జోనా సంజీవా మృతి



చిక్కడపల్లి, మార్చి 18 ప్రభాతవార్త: క్రైస్తవుల పక్షపాతి, సీనియర్ పాస్టర్ గోనె జోనా సంజీవా(86) తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు గోనె సాల్మన్, గోనె సుకుమార్, కుమార్తెలు గోనె షిబా, గోనె సునీత, గోనె సుచరిత ఉన్నారు. సోమవారం గోల్కొండ క్రాస్‌రోడ్స్ ఎంబి.బెథెల్ చర్చ్ సీనియర్ పాస్టర్ అయిన సంజీవా గత కొన్ని దశాబ్దాలుగా క్రైస్తవులకు అండగా ఉంటూ వారికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ వస్తున్నారు. సోమవారం కుటుంబ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సీనియర్ పాస్టర్లు, బంధువులు, క్రైస్తవ సమాజం ప్రతినిధులు, స్నేహితుల అశ్రునయనాల మధ్య బోయిగూడ క్రిస్టియన్ స్మశానవాటిలో క్రైస్తవ సంప్రదాయం ప్రకారంగా అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు డానియాల్ ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సభలో బిషప్ కె.తిమోతీ, రెవరెండ్ సెన్నా, దేవిడ్ జఫనియా, రెవరెండ్ మెన్నో జోయెల్, రెవరెండ్ అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గోనె జోనా సంజీవా ఆశయాలను మున్ముందు కొనసాగిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.


**IN THE COURT OF THE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD.**
**OS No.467 OF 2023**

Madhusudan Sarda ....Plaintiff

AND

State of Telangana and others ...Defendants

To
**DEFENDANT No.4**
**Ambily Technologies Pvt. Ltd. with CIN No. U72300TG2016PTC103979 and its regd. office at flat no. 402A, 4th floor, Block-D, splendour apartment, gajularamaram, jeedimetla, Hyderabad-500055**

Whereas the Plaintiff has instituted a suit for Damages. You, Defendant No.4 is hereby summoned to appear in this court in person or by a pleader duly instructed on the 15.04.2024 at 10-30 am.Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

**//BY ORDER OF THE COURT//**
**ADVOCATE FOR PLAINTIFF**
**CH V PRASAD BABU**
**(9848172446)**

**IN THE COURT OF THE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD.**
**OS No.468 OF 2023**

Sanjay Sarda ....Plaintiff

AND

State of Telangana and others ...Defendants

To
**DEFENDANT No.4**
**Ambily Technologies Pvt. Ltd. with CIN No. U72300TG2016PTC103979 and its regd. office at flat no. 402A, 4th floor, Block-D, splendour apartment, gajularamaram, jeedimetla, Hyderabad-500055**

Whereas the Plaintiff has instituted a suit for Damages. You, Defendant No.4 is hereby summoned to appear in this court in person or by a pleader duly instructed on the 15.04.2024 at 10-30 am.Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

**//BY ORDER OF THE COURT//**
**ADVOCATE FOR PLAINTIFF**
**CH V PRASAD BABU**
**(9848172446)**


## 9వ అంతస్తు నుండి పడి వ్యక్తి మృతి



జీడిమెట్ల, మార్చి 18, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి 9వ అంతస్తు నుండి కిందపడి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గుర్రాల సత్యనారాయణ (45) సూరారం, రాజీవ్‌గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. సోమవారం రోజువారి మెటీరియల్‌ను గ్రౌండ్ ఫ్లోర్ నుండి పై అంతస్తులకు ఓపెన్ లిఫ్ట్ ద్వారా లోడ్ చేస్తున్నాడు. 9వ అంతస్తుకి లిఫ్ట్‌లో సిమెంట్, ఇసుకను ఎత్తివేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు సత్యనారాయణ లిఫ్ట్ నుండి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.


**In The Court Of The Hon'ble VII Junior Civil Judge: City Civil Court, At: Hyderabad**
**O. S. NO. 4885 OF 2022**

**Between:**
Canara Bank, Saidabad Colony Branch, **... Plaintiff.**

**And**

Sri. Mohd. Kazim Uddin and another. **... Defendants.**

**To,**
1. Sri. Mohd. Kazim Uddin, S/o. Mohd. Kutubuddin Iqbal Massod, Aged: 31 Years, Occupation: Business, R/o. H. No. 17-8-659/33/A/1, Shah Colony, Chanchalguda, Saidabad, Hyderabad, Telangana - 500024.
2. Sri. Syed Mohammed Ali, S/o. Syed Masood Ali, Aged: 37 Years, Occupation: Business, R/o. H. No. 16-2-835/A/8/A, Jayanagar Colony, Saidabad, Hyderabad – 500059.

Please take Notice in the above O.S. No. 4885/2022, that the above suit filed by Plaintiff Bank i.e., Canara Bank, Saidabad Colony Branch against both of you i.e., Def. No. 1 Sri. Mohd. Kazim Uddin and Def. No. 2 Sri. Syed Mohammed Ali for Recovery of a sum of Rs. 8,67,688/- and the Hon'ble Court directed you to appear before this Hon'ble court within 7 days from the date of this publication either in person or by a pleader duly instructed failing which the case will be heard in your absence and decided on merits, that the next date of hearing is on 04/04/2024 for filing proof of this paper publication.

**//By order of the Hon'ble Court//**
**P. Ravinder**
**Advocate,**
Off : H-NO: 16-11-577/1/A, Flat No. 303, Sri Shakthi Homes, 'A'-Block, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad - 500060.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ శ్రీమతి దారోజు ప్రమీల కుమారి తండ్రి శ్రీ డి. ప్రకాశ్ రావు, వయస్సు : 64 సంIIరాలు, వృత్తి : గృహిణి, నివాసం : ఇం.నెం.13-6-421/ఎ/74, కనకదుర్గా కాలనీ, గుడిమల్కాపూర్, హైదరాబాద్, టీఎస్- 500067 వారు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పెద్దఅంబర్‌పేట్ క్రింద పెద్దఅంబర్‌పేట్ గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం.240లో ఒక్కొక్కటి 200 చ.గ.లు లేదా తత్సమానమైన 167.23 చ.మీ.ల విస్తీర్ణం గల ఓపెన్ ల్యాండ్ నెం.682 మరియు 683 యావదాస్తిని వీలునామా ద్వారా పొందినారు. సదరు ఆస్తి సరిహద్దులు : ప్లాట్ నెం.682 సరిహద్దులు ఉత్తరం : ప్లాట్ నెం.683, దక్షిణం : ప్లాట్ నెం.681, తూర్పు : ప్లాట్ నెం.691, పడమర :33' వెడల్పు రోడ్. **ప్లాట్ నెం.683 సరిహద్దులు** : ఉత్తరం : ప్లాట్ నెం.684, దక్షిణం : ప్లాట్ నెం.682, తూర్పు : ప్లాట్ నెం.690, పడమర : 33' వెడల్పు రోడ్. ఇందుకు సంబంధించి పైన తెలిపిన ప్లాట్లపై ఎవరేని వ్యక్తి/లు ఏవైన హక్కు(లు), టైటిల్, క్లెయిములు, ఇంటరెస్ట్, అటాచ్‌మెంట్లు లేదా అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలోగా సంబందిత పత్రములతో క్రింది సంతకందారును సంప్రదించవచ్చును. లేనియెడల నా క్లయింట్ పైన తెలిపిన ప్లాట్లపై రిజిస్ట్రేషన్ ఫార్మాలిటీలను పూర్తి చేయుటకు ముందుకు సాగెదరు. అనంతరం పైన తెలిపిన ఆస్తిపై ఎటువంటి క్లెయిములు లేదా ఏవైనా అభ్యంతరములను అనుమతించబడవు.

సం/- కందుకూరి నర్సింహాచారి,
న్యాయవాది
ఇం.నెం.3-11-177, రోడ్ నెం.6, ఆర్.టి.సి. కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500074. ఫోన్ : 9949835415.

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client BIJJALA JAYAMMA, W/o Bijjala Jagannadam being AGPA Holder of Bijjala Jagannadham had lost her Original Registered Sale Deed bearing Document No. 2328/2015 Dated 27.04.2015 and Link Documents pertaining toPlot No.138, admeasuring 333 sq.yds or 278.38 sq.mts in Sy.Nos.238, 246/AA, 247/AA, situated at Turkayamjal Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded on North: 25 Feet Wide Road, South: Plot No.137, East: 25 Feet Wide Road, West: Plot No.127 while he was shifting his house from Hastinapuram, Teacher Colony to Nandi Hills.

If any person or persons finds the Original Registered Sale Deed bearing Document No.2328/2015 Dated 27.04.2015 and Link Documents and the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original documents shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client.
Hence this Public Notice.
Hence, this Public Notice.

Sd/-
**MASULA RAMAKRISHNA,**
Advocate,
Plot No.27, Thirumala Colony, Sagar Ring Road, L.B.Nagar, Hyderabad – 500 074.
Phone: 9849238349

**IN THE COURT OF HON'BLE III ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
**O.S.No.575 of 2022**

Between:
Vegiraju Surapu Raju, S/o.Vegiraju Appala Raju, R/o. 31/2 3RT, Vijayanagar Colony, HYDERABAD-500 075....Plaintiff

**And**

Kuttadi Srinivas, S/o. Late. K.Srinivas, R/o. H.No.2-252, Sri Ram Nagar Colony, Jawahar Nagar Near Indus World School, Shameerpet Mandal, JJ Nagar colony, R.R.District.

**SUMMONS**

Please take notice that the above named Plaintiff filled the above Suit For the recovery of an amount of Rs. along with interest Before the Hon'ble XVII Senior Civil Judge, Hyderabad summons/notices sent to you un served. Hence the Hon'ble Court ordered summons/notices by way of this publication. The above Suit is posted on **04.04.2024 at 10.30 AM** in the above said Court, is Hon'ble Court, you are required to appear before the Hon'ble Court on that day by 10.30 AM either in person or through an advocate or else the matter will be proceeded in your absence.

**// BY ORDER OF THE COURT//**
**Sd/- V. RADHA KRISHNA SARMA**
**Y.V.S.S.SIVA SARMA,**
**Y.HARIKA**
**Advocates,**
12-1-331/35, ASIF NAGAR, DATTATREYA COLONY, HYDERABAD.-500 028.T.S.

**PUBLIC NOTICE**
**for lost documents**

The general public is hereby informed that original Sale deed dated 29.05.2005 bearing document No. 6760/2005 registered at Joint Sub Registrar of Assurances, Rajendranagar in respect of Property bearing House No. 6-6-4/1 (Old Nos. 4-76/3 and 4-76/4/N) total admeasuring 742 Sq. Yards or 620.31 Sq. Meters situated at Babulreddy Nagar, Katedan Village, Rajendranagar Municipality was found missing while carrying the said original documents and other office stamps kept in a leather bag, while coming in a city bus from Office at Aramghar to House at Afzal Gunz, and noticed that the bag was not traced in the bus. It is therefore requested that if anyone found/possess the above mentioned bag containing the original document, the same shall be handed over at below mentioned address.

Sd/-
Sri M. Rammohan
Door No. 5-5-190F/305, Darussalam, Patel Nagar, Nampally, Hyderabad G.P.O., Hyderabad

**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT SECUNDERABAD:**
**OS NO. 791 / 2021**

**Between:**
State Bank of India
SME Centre Secunderabad,
Ist Floor, Administrative Office,
Patny Centre, Secunderabad -03
Rep. by its Chief Manager **...Plaintiff**

**And**

Mr. Nalla Rajesh **...Defendant**

To
Mr. Nalla Rajesh
H.No.1-2-606/119
Near Indira Park
BandlaMaisamma Nagar,
Hyderabad -500 080.

Please take notice that the above named plaintiff instituted the above suit against you for recovery of Rs2,56,296-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 27-03-2024at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

**By order of the Court.**
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

**IN THE COURT OF THE MACT CUM III ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS : AT : HYDERABAD**
**M.V.O.P. No. 3014 of 2021**

Between:
Smt. Sameena Begum & others **... Claimants**

**AND**

Mudavath Mohan & others **...Respondents**

**NOTICE**

**To**
1. Mudavath Mohan, S/o. Mudavath Gopi, R/o. Laxmi Thanda, Buddharam, Gopalpeta., Wanaparthy, Mahabubnagar Dist. - 509 206. **(Respondent No. 1)**
2. Amradi Santhosh Goud, S/o, Not known, R/o. H.No.4-9, Komati Bastin; Balanagar, Quthbullapur, Medchal Malliri District. **(Respondent No.2)**

Please take notice that the above named claimants have filed the case against you for grant of compensation on account of death of late Shaik Hussain, in a motor vehicle accident.

That the above case is posted to 03-04-2024 at 10.30 a.m., for your appearance. If you fail to attend before the Honble Court on the above said date and time, the case will be decided in your absence, as per law.

**(BY ORDER OF THE COURT )**
**T. VISHWARUPA CHARY**
ADVOCATE
101, 1st Floor, Harikriahna Residency, H.No.11-10 -1/A, Vijayapuri Colony, Road No. 1, Kottapet, Hyderabad- 102.

## డిగ్రీ కళాశాల భవనం నిర్మించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి



ఉప్పల్‌లో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ప్రిన్సిపల్ సునీత తదితరులు

**ఉప్పల్, మార్చి 18 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపల్ సునీత సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల మంజూరై ప్రభుత్వ పాఠశాలలోని నాలుగు గదులలో నడుస్తుందని, దీని వల్ల ఇబ్బందు లు వస్తున్నాయని విన్నవించారు. గత ప్రభుత్వంలోనే డిగ్రీ కళాశాల మంజూ రైందని, స్థలం లేకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని విన్నవించారు. స్థల విషయం పెండింగ్‌లో ఉండడంతో కొత్తగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయా లని కోరారు. ఉప్పల్ భగాయత్‌లో ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని, ఇందులో భవనం నిర్మించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో డిగ్రీ కళాశాల తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలి పారు. కొత్తగా మంజూరైన కళాశాల విషయంపై విద్యాశాఖ మంత్రితో చర్చించి కళాశాల నిర్మాణం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.తిరుపతి, ప్రిన్సిపల్ డా.సునీత, హౌజింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, సూరం శంకర్, సాలార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ మెటిడస్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి, ఆకుల మహేందర్ తదితరులు

**ఉప్పల్, మార్చి 18 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రామస్వామి పంక్షన్‌హాల్‌లో సెయింట్ మెటిడస్ మోడల్ స్కూల్ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులని, విద్యార్థుల భావిభారత నిర్మాతలని కొనియాడారు. బాల్యం లో నేర్చుకున్న క్రమశిక్షణ భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఆకుల మహేందర్, ఉప్పల్ బిఆర్ఎస్ఎంపి ప్రసిడెంట్ ధన్‌సాగర్, జిల్లా టిఆర్ఎస్ ఏంఏ అధ్యక్షుడు నాగరాజు, ఇండియన్ మౌంటెనర్ అండ్ మోటివేషన్ స్పీకర్ జాహ్నవి, స్కూల్ అడ్వయిజర్ డానియల్ ప్రవీణ్, డైరెక్టర్ జాన్సన్‌జాన్, ప్రిన్సిపల్ ఆర్ఎస్ సన, ఛైర్‌పర్సన్ గౌసియాబేగం, పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడలతో చక్కటి ఆరోగ్యం : అంకమ్మరావు



విద్యార్థును అభినందిస్తున జడ్ఇఓ అంకమ్మరావు, ప్రిన్సిపల్ భానుమతి

**మలక్‌పేట, మార్చి 18 ప్రభాతవార్త :** క్రీడలతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుం దని భాష్యం జోనల్ ఇంఛార్జి అంకమ్మరావు తెలిపారు. భాష్యం లిటిల్ చాం ప్స్ జోనల్ లెవల్ ఫైనల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించగా భాష్యం జోన్-3కి సంబంధించిన 8 బ్రాంచ్‌ల మధ్య వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో దిల్‌సుక్‌నగర్ లిటిల్ చాంప్స్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఛాంపియన్‌షిప్ ట్రోఫిని గెలుచుకుని మొదటి స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్ఇఓ గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపా టు క్రీడలలో చక్కటి శిక్షణను ఇస్తున్నామని అన్నారు. క్రీడలు విద్యార్థులలో మానసిక వికాసాన్ని, శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భానుమతితోపాటు ఇతర బ్రాంచ్‌ల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశ ప్రగతి : పి.ఈశ్వరమ్మయాదవ్



మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

**వనస్థలిపురం, మార్చి 18 ప్రభాతవార్త :** మహిళలు రాజకీయంగా, సామాజికం గా, ఆర్థికంగా రాణించినప్పుడే దేశాభివృద్ధి చెందుతుందని మాజీ కౌన్సిలర్ పి.ఈశ్వరమ్మయాదవ్ పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్‌లోని జనప్రియ హోమ్స్ కాలనీలో శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు క్విజ్, డ్యాన్స్‌లు, కవితలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం తోపాటు సన్మానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా రాణించాలని, ఉచితంగా న్యాయ సలహాలు, సహాయ సహకారాలు అందించడానికి తన వంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలి పురం కార్పొరేటర్ సతీమణి రాగుల కృష్ణవేణి, టి.విజయలక్ష్మి, రాహిణి సమాఖ్య అధ్యక్షురాలు కె.మమత, మహిళా మండలి అధ్యక్షురాలు పి.జ్యోతి సాయి, కె.రమ, పి.రాజేశ్వరి, పద్మావతి, మమత, భాగ్యలక్ష్మి, శశికళ, విజయలక్ష్మి, సత్యవతి, రమ, పద్మావతి, దేవకి, రత్నకుమారి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తా : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



కార్యకర్తలు, నాయకులతో కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధి లోని నేరెడ్‌మెట్ డివిజన్ సిబిఎన్ కాలనీ, భూపేష్ నగర్, కిందిబస్తి, కుమ్మరి బస్తి,మంగలబస్తి, కల్వర్లిలైన్, యాప్రాల్ తదితరప్రాంతాల్లో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా సిబిఎన్ కాలనీలో వాంబే గృహాలకు మంచినీరు, పారిశుధ్య నిర్వ హణ, రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్‌స్తంభాలు, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వైర్లు, బాక్స్‌డ్రైన్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ షెడ్డు, భూపేష్ నగర్‌లో ఎస్సి స్మశాన వాటిక ప్రహరీగోడ, షెడ్ నిర్మాణం, బోర్‌వెల్ మరమ్మతులు, కింది బస్తి, మంగలిబస్తిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ ఏర్పాటు, కల్వరిలైన్ యాప్రాల్ ముస్లిం స్మశానవాటిక, మసీద్ ప్రహరీగోడ నిర్మాణం తదితర సమ స్యలను ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేసారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడు తూ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే దిశగా స్థానిక కార్పొరేటర్‌తో చర్చించి ప్రత్యేక నిధులు కేటాయించేలాగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, రావుల అంజయ్య,జి.కె హన్మంత్‌రావు, మధుసూధన్ రెడ్డి, కరంచంద్, రమేష్, శివకుమార్, శంకర్‌రావు, శ్రీనివాస్, శ్యామ్, సాధిక్, రఫిక్, ఆరిఫ్, గౌస్, నరేష్, రామచందర్, శివ, శోభారాణి, రుబీనా, నవనీత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీల నియామకం : కొంతం యాదిరెడ్డి



నియామకపు పత్రాలను అందుకుంటున్న ఫోరం కమిటీ సభ్యులు

**తుర్కయాంజల్, మార్చి 18 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డా.చీమ శ్రీనివాస్ ఆదేశాలమేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి అధ్యక్షతన సోమవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వివిధ కమిటీల నియామ కాలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులుగా గజ్జి ఐలయ్యయాదవ్, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలుగా ఆమనగంటి రాధ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండె రవీందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కో-కన్వీనర్ గా బంగారి నర్సింగ్‌రావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా తన్నీరు కళా పూర్ణలను నియమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ కందాల బల్ దేవ్‌రెడ్డి, గుర్జని వెంకటేశంగౌడ్, కారింగుల నరేందర్‌గౌడ్, నౌస్ ఇందిర, ఎలిగపెల్లి కృష్ణ, ఎసూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో కరాటే గ్రేడింగ్ బెల్ట్‌ల ప్రదానం

**సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మున్సిపల్ గ్రౌండ్స్‌లో సోమవారం కరాటేలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గ్రేడ్‌ల వారీగా బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి విద్యార్థులు విన్యాసాలను వీక్షించి అనంతరం బెల్ట్‌ల ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాలి: సిల్వర్ ద్రాప్స్ ఛైర్మన్ శ్రీనివాసరావు



కరాటే బెల్ట్‌లు, సర్టిఫికెట్లు ప్రదానం చేసిన సిల్వర్‌డ్రాప్స్ ఛైర్మన్ శ్రీనివాసరావు

**సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని సిల్వర్ డ్రాప్స్ విద్యా సంస్థల ఛైర్మన్, కరాటే బ్లాక్ బెల్ట్ హోల్డర్ జె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లెలగూడలోని సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ గ్రౌండ్స్‌లో సోమవారం సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ డైరెక్టర్ డాక్టర్ బి.చందర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్ట్ పరీక్షల ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరావు కరాటే గ్రేడింగ్ పరీక్షలను ప్రారంభించి అనంతరం విద్యార్థులకు గ్రేడ్ బెల్ట్‌లను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం కూడా పెంపొందుతుందనని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ సత్యశంకర్, గోవిందరావు, పలువులు మాస్టర్లు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలలో ముస్లీంలకు రెండు టిక్కెట్లు కేటాయించాలి : ఇర్ఫాన్ జాఫ్రి

**మలక్‌పేట, మార్చి 18 ప్రభాతవార్త :** రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ముస్లింలకు అధ్యక్షుడు మౌలానా ఇర్ఫాన్ జాఫ్రి పేర్కొన్నారు. కులీ కుతుబ్‌షా వెల్ఫేర్ సొసైటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ముస్లింలకు కనీసం రెండు ఎంపి టికెట్లు కేటాయించాలని పేర్కొన్నారు. ముస్లిం నాయకులు పలువురు మాజీసిఎం కెసిఆర్‌కే అండగా ఉండి పార్టీ జెండాను మోస్తున్నారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ ముస్లింలకు ప్రాధాన్య త ఇవ్వడం జరిగిందని, మహమూద్ అలీని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఉప ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా నియమించడం జరిగిం దని గుర్తు చేసారు. దేశవ్యాప్తంగా ముస్లింలకు సమాన వాటా ఉందని పేర్కొ న్నారు. అనంతరం మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి లాయఖ్ అలీ మాట్లాడుతూ పార్టీ అధిష్టాం అవకాశం కల్పిస్తే హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు.

## కెఎల్ఆర్, పారిజాతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కెఎల్ఆర్, పారిజాత

**సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ కుర్మల్‌గూడ ఇందిరానగర్, జెఎన్ఎన్‌యుఆర్ఎస్ కాలనీలకు చెందిన సుమారు నూట యాభై మంది స్థానికులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిల సమక్షంలో వారు కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ మేరకు వారు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలునాయక్, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరాంరెడ్డి, సీనియర్ నాయకులు ఎర్ర జైహింద్‌కుమార్, రాళ్ళగూడెం శ్రీని వాస్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, బాల్‌నింగని జంగయ్య, బోయపల్లి వెంకట్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సుభాన్ యాదవ్, బొద్రమోని మధు, ఆనంద్, నర్సింహ, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉండి బాధ్యతతో పని చేస్తా : మల్‌రెడ్డి రామ్‌రెడ్డి



మల్‌రెడ్డి రామ్‌రెడ్డిని సత్కరిస్తున్న మహిళలు

**ఎల్.బి.నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మల్‌రెడ్డి రామ్‌రెడ్డి నియమితులైన సందర్భంగా ఎల్బీన గర్ నియోజకవర్గం చైతన్యపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ అభిమానులు చేరుకొని ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి రాష్ట్ర అభివృద్ధికోసం పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మంజులరెడ్డి, వేణుయాదవ్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బండ సురేందర్‌రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ, జయపాల్‌రెడ్డి, సుజాతరెడ్డి, అరుణ్, భాను, శరత్‌రెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్‌చారి, వెంకటేష్, గోవర్ధన్, రవి, నారాయణ, స్వామి పాల్గొన్నారు.

## మంత్రులకు, పార్టీ పెద్దలకు చల్లా కృతజ్ఞతలు



మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పట్టణ మౌలిక సదుపా యాలు, ఆర్థిక సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సోమవారం పలువురు మంత్రులను, పార్టీ పెద్దలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాలశాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కి గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమాల్లో మీర్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చల్లా కవితా బాల్‌రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, నాయకులు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మురళిగౌడ్, విజయ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల కార్యకర్తలు బిజెపిలో చేరిక

**బోడుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త :** తుప్పత్ ఆనంద్ ఆధ్వర్యంలో గోనె శ్రీనివాస్ అధ్యక్షతన 14, 15 డివిజన్ల నుండి 100 మంది కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు. 15 డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు నూకల సాయి నరేందర్, కొంతమంది యువకులతో కలిసి ఈటెల రాజేందర్, ఏనుగు సుదర్శన్ సమక్షంలో బిజెపిలో చేరారు. చేరిన వారిలో మహిళలు నందీశ్వరి, కళ్యాణి, పురుషోత్తం సత్యనారాయణ, ప్రవీణ్, ప్రేమ్, అజయ్, పవన్ యాదవ్, ఆదిత్య, బాబు, సురేందర్, విజయ్, వెంకటేష్, శేఖర్ యాదవ్, గోపికృష్ణ, కృష్ణ యాదవ్, జ్ఞానేశ్వర్, చందు, నవీన్ రెడ్డి, సురేష్, కృష్ణ యాదవ్, రామకృష్ణ, సతీష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వరకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

**ఎల్.బి.నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్ శ్రీవెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయిందని ఎన్నికల అధికారి శాంతిప్రసాద్ తెలిపారు. అధ్యక్షునిగా గందు ధనంరెడ్డి, ఉపాధ్యక్షునిగా మరోజు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా పివిఎస్.ప్రసాద్, కోశాధికారిగా ఎస్‌విఎస్.సాయికిరణ్,జాయింట్ సెక్రటరీలుగా పి.మధుసూదన్ రెడ్డి, బోడ శంకర్, కల్చరల్ సెక్రటరీగా రామొగ్గల విజయకుమార్, ఆర్గనైజేష న్ సెక్రటరీగా బంగారు సందీప్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ధనంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు సహకారం అందజేసిన ప్రతిఒక్కరి ఆశయానికి అనుగుణంగా కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే సబితారెడ్డి



కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 18 ప్రభాతవార్త :** చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మహేశ్వరం నియోజక వర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శ్రీనగర్‌కాలనీ లోని సబితాఇంద్రారెడ్డి నివాసంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వ హించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం సన్నా హాక సమావేశం ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు మీర్‌పేటలోని ఎస్‌వైఆర్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్మన్లు, మాజీ ఛైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డివిజన్‌ల అధ్యక్షులు, నాయకులు కార్యక్ర మంలో పాల్గొనాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ, ప్రకాష్‌గౌడ్, కాలే యాద య్య, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, యెగ్గే మల్లేశం, బొగారపు దయనంద్ గుప్తా, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, యువ నాయకులు కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ఎన్నిక



అధ్యక్షునిగా ఎన్నికైన శివకుమార్‌ను సత్కరిస్తున్న కాలనీ నేతలు

**ఉప్పల్, మార్చి 18 ప్రభాతవార్త :** ఉప్పల్ బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియే షన్ కమిటి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీరప్పగడ్డ కమ్యూనిటిహాల్‌లో జరిగిన సమావేశంలో కాలనీ కార్యవర్గాన్ని ఎన్నుకుంటూ తీర్మానించారు. కాలనీ పెద్దలు సామల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాలనీ కమిటి అధ్యక్షునిగా రాచకొండ శివకుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.నవీన్‌కుమార్, సామల నరేందర్, ప్రధాన కార్యదర్శు లుగా పిట్ల శ్రీనివాస్, వి.రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సామల మధు, తమ్మల శ్రీను, టి.హరీష్, ఎస్.మహేష్, కోశాధికారిడా బుగ్గ సాయిబాబా, కార్యనిర్వహణ కార్యదర్శులుగా బి.సతీష్,ఎస్.మణికంఠ, మెంబర్లుగా కె.నర సింహా, పి.కృష్ణ, చీఫ్ అడ్వయిజర్లుగా టి.మారుతీ, పి.బిక్షపతి, ఎస్.కృష్ణ, కె.ప్రకాష్, కె.పాండు, కిరణ్‌కుమార్, నర్సింగ్‌రావు, కమిటి మెంబర్లుగా పి.శివకుమార్, ఎం.రాజు మరో పది మంది ఎన్నికైనట్లు తెలిపారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా అరికట్టాలి : చేతన



డిసి అంజనేయులుకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు

**ఉప్పల్,మార్చి 18 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్‌నెం.8లోని ఎస్ఆర్ అపార్ట్‌మెంట్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తున్నారని, దీనిని అరి కట్టాలని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన సోమవారం డిసి అంజనేయులు ను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మా ణాలు చేస్తున్నారని, దీనిని అరికట్టాలని కోరారు. దీనిపై డిసి అంజనేయులు స్పందిస్తూ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి కీర్తన్, బిజెపి సీనియర్ నాయకు లు సుమన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌కు వడ్డెర సంఘం నాయకుల సన్మానం



జైపాల్‌ను సన్మానిస్తున్న వడ్డెర సంఘం నాయకులు అయిలమల్లు, తదితరులు

**తుర్కయంజల్, మార్చి 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సిఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వడ్డెర కులాన్ని గుర్తించి ఎంబీసీ నూతన ఛైర్మన్‌గా జెరిపేటి జైపాల్‌ను నియమించడంతో జైపాల్ నివాసానికి వెళ్లి వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు, రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి ఆయనను సన్మానించారు. వడ్డెర కులానికి ఎంబీసీ ఛైర్మన్ ఇచ్చినందుకుగాను సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర వైస్ ఛైర్మన్ కుంచపు దేవరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం, రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగుల వెంకటరమణ, ఉమ్మడి మహ బూబ్‌గర్ జిల్లా కోశాధికారి దేరంగుల బాలస్వామి, వైస్ ఛైర్మన్ సంపంగి కృష్ణ, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ పెన్షనర్స్ నూతన కార్యవర్గ ఎన్నికలు : వినయ్‌కుమార్

**మలక్‌పేట, మార్చి 18 ప్రభాతవార్త :** మలక్‌పేట సలీంనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ ప్రస్తుత కార్యవర్గం మూడు సంవత్సరాల కాల పరిమితి మార్చి నెలాఖరు నాటికి పూర్తి అవుతున్నతందున బైలాస్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కార్యవర్గం తీర్మాణించిందని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వినయ్‌కుమార్ తెలిపారు. ఈఈమేరకు రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి.వి.హన్మంతరావును ఎన్నికల అధికారిగా నియమిస్తూ లేఖ అందజేసారు. బైలాస్ ప్రకారం 2014-27 కాలానికి సంబంధించి కార్యవర్గం ఎన్నుకోవడం కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసామన్నారు. మార్చి 29వ తేదీన సలీంనగర్ అసోసియేషన్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ, అదే రోజు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. 30వ తేదీన ఎన్నికలు, ఏకగ్రీవమైతే ఫలితాల ప్రకటన, లేకుండా 31వ తేదీన చైతన్యపురి సాయినగర్‌లోని సీని యర్ సిటిజన్స్ సేవా సమితిలో పోలింగ్ జరుగుతుందన్నారు. అనంతరం 2 గంటలనుండి ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలను ఎన్నికల అధికారి ప్రకటిస్తారని తెలిపారు. సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.